

## అకాల వర్షం.. కర్షకులకు కష్టం


# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ ఆదివారం | 18 మే 2025 | ■ 9 పేజీలు




■ తగ్గుతున్న భూసారం.. భవిష్యత్తు అంధకారం ■ నిర్జీవంగా మారుతున్న పంట భూములు, సహజత్వాన్ని కోల్పోతున్న పుడమి తల్లి

■ కలుషితమవుతున్న భూములు, కష్టంగా మారిన సాగు ■ నీటి కొరత, అధిక వినియోగం ■ అధిక రసాయనిక ఎరువుల వినియోగం

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

మనిషి అభివృద్ధి పేరిట ప్రకృతిని మితిమీరి వినియోగం చేస్తున్న కొద్దీ భూమి సహజ స్వరూపం మారిపోతోంది, వ్యవసాయానికి కీలకమైన భూసారం రోజురోజుకూ తగ్గిపోతోంది, ఒకప్పుడు ఎంతో సారవంతంగా, అన్నీ రకాల పంటలు పండించేందుకు వీలుగా ఉండే భూమి ఇప్పుడు నిస్సారంగా, పోషకాల లోపంతో తన సహజత్వాన్ని కోల్పోతుంది. మన పూర్వీకులు ఎటువంటి ఎరువులు, పురుగులు మందులు వాడకుండానే అన్నీ రకాల పంటలను భూమిలోని సహజ పోషకాలు, సూక్ష్మ జీవుల సహాయంతోనే పండించే వారు, అలాంటి వారు ఎటువంటి అనారోగ్య సమస్యలు లేకుండా చాలా సంవత్సరాల పాటు సంతోషకరమైన జీవితాన్నీ గడిపేవారు, కానీ పెరుగుతున్న జనాభాకు తగినంత ఆహార లభ్యత కొరకు హరిత విప్లవం తరువాత, హైబ్రిడ్ వంగడాలు రావడం విరివిగా రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం పెరగడం వలన నేల ఆరోగ్య స్థితి పూర్తిగా దెబ్బతిన్నది, అలాగే నానాటికి సాగు విధానాలు పూర్తిగా మారిపోయి భూమిని నిస్సారంగా మారుస్తున్నాయి.

# క్షీణిస్తున్న భూసారం
# క్షోభిస్తున్న భూమాత

6లో



9లో

## కడెం ప్రాజెక్టు భద్రతకు ప్రణాళిక

■ కడెం పరివాహక ప్రాంతాల్లో ముంపు నివారణకు చర్యలు చేపడతాం

■ నిర్మల్ పట్టణంలోని జీఎన్ఆర్ కాలనీలో వర్షాకాలంలో ఏర్పడే వరద ముప్పును నివారించేందుకు శాశ్వత పరిష్కార చర్యలు

■ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి అర్వింద్ కుమార్

కడెం నది పరివాహక ప్రాంతాలు ముంపునకు గురి కాకుండా అవసరమైన పటిష్ట చర్యలు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అర్వింద్ కుమార్ అన్నారు. శనివారం జిల్లా పర్యటనలో భాగంగా ఆయన కడెం ప్రాజెక్టును సందర్శించి, గేట్ల పనితీరు, వరద నియంత్రణ ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా ఎన్డీఆర్ఎఫ్ డిప్యూటీ కమాండర్ దామోదర్ సింగ్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి ప్రాజెక్టు వద్ద జరిగిన విస్తృత సమీక్షలో ప్రత్యేక కార్యదర్శి పాల్గొన్నారు. గతంలో ప్రాజెక్టులో నీటిమట్టం పెరిగిన సమయంలో గేట్లు ఎత్తే ప్రక్రియలో లోపాలు తలెత్తిన నేపథ్యంలో ప్రమాదకర పరిస్థితులు ఏర్పడినట్టు జిల్లా కలెక్టర్ వారికి వివరించారు.

## రహదారుల కోసం రూ. 78 కోట్లు



3లో

మంచిర్యాల నగరపాలక సంస్థలోని వ్యాపార ప్రాంతాల రహదారుల సుందరీకరణకు రూ.78 కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు తెలిపారు. శనివారం వ్యాపారస్తులతో కలిసి మార్కెట్ చౌరస్తాలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మార్కెట్ రోడ్, శ్రీనివాస టాకీస్ రోడ్, వాటర్ ట్యాంక్, వెంకటేశ్వర టాకీస్, శ్రీ విశ్వ నాథ ఆలయం, కాలేజ్ రోడ్లలలో సుందరీకరణకు శ్రీకారం చుట్టనున్నట్లు వెల్లడించారు. రహదారుల విస్తరణ, భూగర్భ మురికి కాలువలు, ఫుట్ పాత్ నిర్మాణ పనులను జూన్‌లో ప్రారంభించనున్నట్లు తెలిపారు.



9లో

పార్టీ కోసం పని చేసే

## వారికి ప్రాధాన్యత

పార్టీ కోసం పనిచేసే వారికి ప్రాధాన్యత ఉంటుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చంద్రశేఖర్ గౌడ్ అన్నారు. లక్ష్మణచందా మండలం కనకాపూర్ గ్రామంలో లక్ష్మణచందా, మామడ మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత సన్నాహక సమావేశం శనివారం నిర్వహించారు.

## పోలీసులకు స్థానికంగానే ఆరోగ్య భద్రత సేవలు



9లో

వేటగాళ్ల ఉచ్చుకు ఎల్లూరు

## అటవీ ప్రాంతంలో పెద్దపులి మృతి

- విచారణ జరుపుతున్న అటవీ శాఖ అధికారులు, అదుపులోకి
- ఆరుగురు అనుమానితులు
- వివరాలు వెల్లడించిన ఎఫ్‌డీపీటీ శాంతరాం





## జిఎన్ఆర్ కాలనీలో వరద ముంపునకు

# శాశ్వత పరిష్కారానికి చర్యలు

**రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అర్వింద్ కుమార్, విపత్తు నిర్వహణ విభాగం డిప్యూటీ కమాండెంట్ దామోదర్ సింగ్‌లతో కలిసి కాలనీలో పర్యటించిన నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**





**నిర్మల్, మే 17 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ పట్టణంలోని జిఎన్ఆర్ కాలనీలో వర్షాకాలంలో ఏర్పడే వరద ముప్పును నివారించేందుకు శాశ్వత పరిష్కార చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. శనివారం ఆమె రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అర్వింద్ కుమార్, విపత్తు నిర్వహణ విభాగం డిప్యూటీ కమాండెంట్ దామోదర్ సింగ్‌లతో కలిసి కాలనీలో పర్యటించారు. కాలనీవాసులతో ముఖాముఖీగా మాట్లాడి వరదల వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి వివరంగా అధికారులు తెలుసుకున్నారు. గత కొంతకాలంగా ప్రతి ఏటా వర్షాకాలంలో తీవ్రంగా వరదలు సంభవిస్తున్నాయని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నివాసితులు పేర్కొన్నారు. అధిక వర్షపాతం కారణంగా వరద ముప్పు తలెత్తుతుందని, పరివాహక ప్రాంతాల్లో నిర్మించిన చెక్‌డ్యామ్ వల్ల నీటి ప్రవాహం వరదనీరు కాలనీలో చేరుతుందని కలెక్టర్ తెలిపారు. చెక్‌డ్యామ్ ఎత్తు తగ్గించేందుకు అనుమతులు లభించాయని, తగిన చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గతంలో సంభవించిన వరదల ఫొటో ఎగ్జిబిషన్ ద్వారా వాటి తీవ్రతను అధికారులకు వివరించారు. అంతకుముందు జిల్లా పర్యటనకు వచ్చిన ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి స్థానిక అటవీ శాఖ అతిథి గృహంలో కలెక్టర్ పూలమొక్కను అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసిల్దార్ రాజు, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ పాఠశాలల

# ఎంపికకు దరఖాస్తుల స్వీకరణ

**మంచిర్యాల, మే 17 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఆంగ్ల మాధ్యమం గల ప్రైవేట్ పాఠశాలలు 2025-26 విద్యా సంవత్సరానికి గాను బెస్ట్ అవైలబుల్ పాఠశాలల ఎంపిక కొరకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు పోటు రవీందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన పాఠశాలలలో బెస్ట్ అవైలబుల్ పాఠశాలల పథకం ద్వారా ప్రవేశం పొందిన విద్యార్థులకు 5వ తరగతి విద్యార్థులు 42 వేలు ఉపకార వేతనం, ఉచిత భోజన, వసతితో పాటు 2 జతల దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ట్యూషన్ ఫీజు నిమిత్తం చెల్లించడం జరుగుతుందని తెలిపారు. 1వ తరగతి (డే స్కాలర్)లో ఎంపికైన విద్యార్థులకు 28 వేల రూపాయలు ఉపకార వేతనం, ట్యూషన్తో పాటు ఉచిత 2 జతల దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాల నిమిత్తం చెల్లించడం జరుగుతుందని తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తు ఫారములను ఈ నెల 21వ తేదీ లోగా జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ కార్యాలయంలో అందించాలని తెలిపారు. దరఖాస్తుతో పాటు పాఠశాల అనుమతి ధృవీకరణ పత్రం, పాఠశాలలో సదుపాయాలు, భవనం ప్లాన్, అగ్నిమాపక భద్రత, గత 5 సం॥ల ఉత్తీర్ణత శాతం, పాఠశాలలో నిర్వహించబడుతున్న కోర్సులు, ఉపాధ్యాయులు, సిబ్బంది వివరాలు సమర్పించాలని, అన్ని ప్రాథమిక సౌకర్యాలతో తగినంత మంచి నివాస వసతి ఉండాలని తెలిపారు. ఆసక్తి, అర్హత గల ప్రైవేట్ పాఠశాలలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# టీజీఎఫ్‌డీసీ ఉత్తమ ప్లాంటేషన్ వాచర్‌గా సాయికిరణ్



**జైపూర్, మే 17 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ మంచిర్యాల రేంజ్‌లోని జైపూర్ సిరీస్‌లో పని చేస్తున్న సాయికిరణ్ ఉత్తమ ప్లాంటేషన్ వాచర్‌గా ఎంపికయ్యారు. టీజీఎఫ్‌డీసీ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని రాష్ట్ర స్థాయిలో డివిజన్‌ల వారీగా ప్రకటించిన జాబితాలో ఇక్కడి కాగజ్‌నగర్ డివిజన్‌లోని మంచిర్యాల రేంజ్ నుంచి సాయికిరణ్ ఎంపికయ్యారు. 10సంవత్స రాలుగా ప్లాంటేషన్‌లను రక్షిస్తూ ఉత్తమ పనితీరు ప్రదర్శిస్తున్నందుకు ఈ అవార్డు ప్రకటించారు. ఈ సందర్భంగా కాగజ్‌నగర్‌లో జరిగిన కార్యక్రమంలో డివిజనల్ మేనేజర్ శ్రావణి చేతుల మీదుగా సాయికిరణ్ ప్రశంసా పత్రంతో పాటు 5000 రూపాయల నగదు బహుమతి అందుకున్నారు. సాయి కిరణ్‌ను టీజీఎఫ్‌డీసీ మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ సురేష్ కుమార్‌తో పాటు రేంజ్ సిబ్బంది అభినందించారు.

# సిబిల్ స్కోర్ నిబంధన వెనక్కి తీసుకోవాలి



**ఆసిఫాబాద్, మే 17 (ప్రభాత సమాచారం)**

రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా అర్హులను ఎంపిక చేయడానికి సిబిల్ స్కోర్ ఆధారం చేసుకునే నిబంధన వెనక్కి తీసుకోవాలని జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించడం అభినందనీయమన్నారు. గత ప్రభుత్వ హయంలో కేవలం రెండు దాపాలుగా మాత్రమే రుణాలు అందించడం జరిగిందన్నారు. ఆ పదేళ్ల కాలంలో నిరుద్యోగ యువకులు ఎలాంటి ఉపాధి లేకుండా నష్టపోయారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు సిబిల్ స్కోర్ నిబంధన విధించడం సరైనది కాదన్నారు. ఈ నిబంధనలతో మారుమూల గ్రామాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనారిటీ నిరుపేద యువకులు నష్టపోయే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సిబిల్ స్కోర్ నిబంధనను వెనక్కి తీసుకొని రుణాలు ఎంపికలో అర్హులైన నిరుపేదలకు ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు.



## అవసరాలకు అనుగుణంగా

# ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

**ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావుతో కలిసి వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ కుమార్ దీపక్ సమీక్ష**

**మంచిర్యాల, మే 17 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని లక్సెట్టిపేటలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల-జూనియర్ కళాశాలలలో మౌలిక సదుపాయాలు సమకూర్చేందుకు అవసరాలకు అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేంసాగర్ రావుతో కలిసి జిల్లా ఇంటర్మీడియట్, విద్యాశాఖల అధికారులు, సంబంధిత ప్రిన్సిపాళ్ళతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ జిల్లాలోని లక్సెట్టిపేట మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల-జూనియర్ కళాశాలలలో విద్యార్థులకు అవసరైమన మేరకు సదుపాయాలు కల్పించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం నూతన భవన నిర్మాణం చేపట్టి ఫర్నీచర్, ల్యాబ్ పరికరాలు, భోధన సామగ్రి ఇతర అన్ని సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా అవసరాలకు అనుగుణంగా ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం పాత భవనంలో కొనసాగుతున్న ప్రభుత్వ పాఠశాలలో 126 మంది, జూనియర్ కళాశాలలో 320 మంది విద్యార్థులు విద్య అభ్యసిస్తున్నారని, వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని తెలిపారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులు చిత్తశుద్ధితో పని చేయాలని, విద్యార్థులకు గుణాత్మక విద్య అందించాలని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఫర్నీచర్ సంబంధిత సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# జీవన శైలిలో మార్పు.. తెస్తోంది ముప్పు



**బెల్లంపల్లి, మే 17 (ప్రభాత సమాచారం)**

ఆరోగ్య జీవన విధానంతో రక్తపోటు దరిచేరదని బెల్లంపల్లి సింగరేణి డివైసీఎంవో మధు కుమార్ అన్నారు. శనివారం ఆసుపత్రిలో ప్రపంచ రక్తపోటు దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రి ఏరియా హాస్పిటల్ డివై సీఎంఓ డాక్టర్ మధుకుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అధిక రక్త పోటు వలన సింగ రేణిలో చాలా మంది కార్మికులు కార్మిక కుటుంబ సభ్యులు ఇబ్బంది పడుతున్నారు. రక్తపోటు వల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. సింగరేణిలో దాదాపు 10శాతం మందికి రక్తపోటు ఉందన్నారు. రక్తపోటును అరికట్టడానికి నూనె పదార్థాలు అధికంగా తీసుకోకూడద న్నారు. కొవ్వు పదార్థాలు కూడా తీసుకోకూడదనీ పేర్కొన్నారు. సిగరెట్లు, బీడీలు తాగకూడదనీ, అలాగే మద్యపానానికి దూరంగా ఉండాలన్నారు. ఈ అలవాట్లకు దూరంగా ఉండాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికలు తెలియజేస్తున్నాయన్నారు. కార్మికులు కార్మిక కుటుంబాలు సరైన జాగ్రత్తలు పాటించాలన్నారు. రాబోయే కాలంలో రక్తపోటు తగ్గించడానికి అందరూ కృషి చేయాలని కోరారు. ప్రపంచ నర్సుల దినోత్సవం సందర్భంగా ఉత్తమ స్టాఫ్ నర్స్ గా ఎన్నికైన బీ.రసరంజని కుమారిని సన్మానించి ప్రశంస పత్రాన్ని అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ ఏఐటీయూసీ ప్రతినిధులు డి ఆర్ శ్రీధర్, ఫిట్ సెక్రటరీ అన్వేష్ పాల్గొన్నారు.



# రహదారుల కోసం రూ. 78 కోట్లు

**- రెండు నెలల్లో టూ టౌన్ కోసం ఓవర్ బ్రిడ్జి పనులు ప్రారంభం - వారంలో ఐటీ పార్కు..**
**- మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేం సాగర్ రావు - నియోజకవర్గ అభివృద్ధిపై చర్చకు రావాలని సవాల్**

**మంచిర్యాల, మే 17 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల నగరపాలక సంస్థలోని వ్యాపార ప్రాంతాల రహదారుల సుందరీకరణకు రూ. 78 కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు తెలిపారు. శనివారం వ్యాపారస్తులతో కలిసి మార్కెట్ చౌరస్తాలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మార్కెట్ రోడ్, శ్రీనివాస టాకీస్ రోడ్, వాటర్ ట్యాంక్, వెంకటేశ్వర టాకీస్, శ్రీ విశ్వనాథ ఆలయం, కాలేజ్ రోడ్లలలో సుందరీకరణకు శ్రీకారం చుట్టనున్నట్లు వెల్లడించారు. రహదారుల విస్తరణ, భూగర్భ మురికి కాలువలు, ఫుట్ పాత్ నిర్మాణ పనులను జూన్‌లో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆలయం దుకాణాల సముదాయంతో పాటు నిబంధనలకు విరుద్ధంగా ఉన్న కట్టడాలను తొలగిస్తామన్నారు.

**టూ టౌన్ కోసం ఫ్లై ఓవర్ బ్రిడ్జి...**
మంచిర్యాల పట్టణంలోని లక్ష్మి థియేటర్ సమీపంలోని తన ఇంటి ముందు నుంచి టూ టౌన్ అనుసంధానంగా ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను రెండు నెలల్లో ప్రారంభిస్తామన్నారు. 2027లోపు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేసి, ప్రారంభించి ప్రజలకు అంకితం చేస్తామన్నారు.

**వారంలో ఐటీ పార్కు...**
మంచిర్యాల కార్పొరేషన్‌లోని వెంపల్లి ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాట్ల ప్రక్రియ వారం రోజుల్లో పూర్తవుతుందని ఎమ్మెల్యే పీఎస్ఆర్ తెలిపారు. లే అవుట్, భూమి కేటాయింపు ఎలా అనే అంశాలపై నిర్ణయం తీసుకుని సకల సౌకర్యాలతో వ్యాపారస్తులకు భూమి విక్రయించడం జరుగుతుంద న్నారు. ఐటీ పార్కులో తాను కూడా కోడి గుడ్ల ఎగుమతి, మామిడి, ఇతర పండ్ల నిలువ చేసే కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ముల్కల్ల నుంచి గోదావరి నదిపై వంతెన నిర్మాణం ప్రక్రియ జరుగుతోందని, అలాగే ఐటీ పార్కుకు అనుసంధానంగా బసంత్ నగర్ వద్ద విమానాశ్రయం ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ వచ్చిందని తెలిపారు. రూ. 45 కోట్లతో ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు మెరుగుపర్చడం వల్ల విద్యార్థుల సంఖ్య 4,800 మందికి పెరిగిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి తన నిర్ణయం నచ్చడంతో రాష్ట్రంలోని పాఠశాలల్లో సౌకర్యాల కల్పనకు పూనుకున్నారని తెలిపారు.

**అభివృద్ధిపై చర్చకు సిద్ధమా...**
అభివృద్ధి విషయంలో ఎవరు చర్చకు వచ్చినా లెక్కలతో సహా వివరించడానికి తాను సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే ప్రేమ సాగర్ రావు అన్నారు. బీఆర్ఎస్‌లా జీఓలు తీసుకువచ్చి పాలాభిషేకం చేయడం లేదని, పక్కాగా నిధులు తీసుకువస్తున్నన్నారు. వచ్చే శాసన సభ ఎన్నికల ఏడాది ముందు అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రజల్లో మమేకమవుతానన్నారు. స్పోర్ట్స్ స్టేడియం నిర్మించాల్సి ఉందన్నారు. ఆరు వేల మందికి రాజీవ్ యువ శక్తి పథకం అందిస్తానని హామీ ఇచ్చారు.



## కుక్కల దాడిలో నీల్గాయి మృతి

**బెజ్జూర్, మే 17 (ప్రభాత సమాచారం)**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ రేంజ్ పరిధిలోని సులుగుపల్లి సమీపంలో పిచ్చికుక్కల దాడిలో నీల్గాయి మృతి చెందింది. బెజ్జూర్ మండలం సులుగుపల్లి గ్రామస్తులు, సమాచారం మేరకు, శనివారం నీల్గాయిని కుక్కలు అటవీ ప్రాంతం నుంచి సులుగుపల్లి వైపు పరిగెత్తించి హతమార్చినట్లు, అటవీ అధికారులకు సమాచారం అందించారు. దీంతో సంఘటనా స్థలాన్ని ఇంచార్జ్ రేంజ్ అధికారి శ్రావణ్ కుమార్, సెక్షన్ అధికారి మల్లికార్జున్, బీట్‌అధికారి మురళి సందర్శించారు. మరణించిన నీల్గాయి మృతదేహాన్ని ఖననం చేసినట్లు రేంజ్ అధికారి శ్రవణ్ కుమార్ తెలిపారు.

## వసతి గృహాల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం**

**మంచిర్యాల, మే 17 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని వెనుకబడిన తరగతుల ప్రీమెట్రిక్, పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలలో ఖాళీగా ఉన్న అడ్మిషన్ల కొరకు 2025-26 విద్యా సంవత్సరానికి గాను అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రీ మెట్రిక్లో 3వ తరగతి నుండి 10వ తరగతి వరకు జిల్లాలోని మంచిర్యాల, లక్షెట్టిపేట, జన్నారం, దండేపల్లి, జైపూర్, మందమర్రి, చెన్నూర్ లలోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల వసతి గృహాలలో బి.సి. (227), ఎస్.సి. (63), ఎస్.టి. (23), ఇతరులు (40) మొత్తం 353 మందికి అడ్మిషన్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. పోస్ట్ మెట్రిక్ (కళాశాల వసతిగృహాలు)లో జిల్లాలోని మంచిర్యాల, లక్షెట్టిపేట, బెల్లంపల్లి, చెన్నూర్, మందమర్రి లలోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల కళాశాల వసతి గృహాలలో బి.సి. (244), ఎస్.సి. (117), ఎస్.టి. (31), ఇతరులు (41) మొత్తం 433 మందికి అడ్మిషన్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. అర్హత గల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో www.bchostels.cgg.gov.in వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు

**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్, మే 17 (ప్రభాత సమాచారం)**
ఉపాధ్యాయులే సమాజ నిర్మాణానికి మూలస్తంభాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. పట్టణంలోని నారాయణ ఒలంపియాడ్ పాఠశాలలో శనివారం నుంచి ప్రారంభమైన ఐదు రోజులపాటు ఉపాధ్యాయుల శిక్షణ తరగతుల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు ఉత్తమ బోధకుడిగా ఎదిగితేనే విద్యార్థులు విజేతలుగా మారగలరన్నారు. బోధనా నైపుణ్యాలు మెరుగుపడితే పఠన, లెక్కింపు, విశ్లేషణాత్మక ఆలోచనా సామర్థ్యాలు విద్యార్థుల్లో పెరుగుతాయన్నారు. పాఠశాల దశ నుండే విద్యార్థుల్లో లక్ష్య నిర్ధారణ అలవాటు చేయాలని, మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన బోధన పద్ధతులను అవలంబించాలన్నారు. ఉపాధ్యాయులు నిరంతరం కొత్త విషయాలు నేర్చుకుంటూ విద్యార్థులకు ఉత్తమ విద్య అందించాలని సూచించారు. ఐదు రోజుల శిక్షణ తరగతులను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రామారావు, విద్యాశాఖ అధికారులు నర్సయ్య, లింబాద్రి, జిల్లా ఉపాధ్యాయ శిక్షణ నిపుణులు, తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**నిర్మల్, మే 17 (ప్రభాత సమాచారం)**
ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ నెల 22 నుంచి 28వ తేదీ వరకు జిల్లాలోని 11 పరీక్ష కేంద్రాల్లో సప్లిమెంటరీ పరీక్షలు జరగనున్నట్లు తెలిపారు. ఫస్ట్ ఇయర్ పరీక్షలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సెకండ్ ఇయర్ పరీక్షలు మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5:30 వరకు నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ పరీక్షలకు మొత్తం 4,927 మంది విద్యార్థులు హాజరుకానున్నారని, వీరిలో ఫస్ట్ ఇయర్‌కు 3,346, సెకండ్ ఇయర్‌కు 1,581 మంది విద్యార్థులున్నారని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల్లో తాగునీరు, ఫర్నీచర్, విద్యుత్, ఫ్యాన్లు వంటి మౌలిక



సదుపాయాలు ముందుగానే సిద్ధం చేయాలని సూచించారు. ప్రతీ కేంద్రంలో విజిలెన్స్ టీములను నియమించి, చీటింగ్‌కి అవకాశం లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద ట్రాఫిక్ అవరోధాలు తలెత్తకుండా పోలీసు శాఖ తగిన ఏర్పాట్లు చేయాలని, విద్యార్థులు సకాలంలో కేంద్రాలకు చేరేలా రవాణా శాఖ సహకరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఏఎస్పీ ఉపేంద్ర రెడ్డి, ఆర్డీఓ రత్నాకళ్యాణి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి పరుశురాం, పోలీసు, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఇసుక రీచ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**మంచిర్యాల, మే 17 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల కార్పోరేషన్ పరిధిలోని తాళ్ళపెల్లి గ్రామంలో ఇసుక రీచ్‌ను శనివారం మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు. ఈ రీచ్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## వెడ్మ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సాయం అందజేత

**ఉట్నూర్, మే 17 (ప్రభాత సమాచారం)**
ఉట్నూర్ మండలంలోని లక్కారం గ్రామానికి చెందిన అందులపల్లి సురేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్‌లోని వెల్ నెస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆస్పత్రికి వెళ్లి సురేష్‌ను పరామర్శించారు. వెల్‌నెస్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యాన్ని అందించాలని సూచించారు. అనంతరం సురేష్ కుటుంబ సభ్యులకు వెడ్మ ఫౌండేషన్ తరపున ఆర్థిక సహాయం అందించారు.



# సిర్పూర్ పేపర్ మిల్‌లో విషవాయువు.. కార్మికుడి మృతి

**కాగజ్‌నగర్, మే 17 (ప్రభాత సమాచారం)**

సిర్పూర్ పేపర్ మిల్‌లో పని చేస్తున్న తాత్కాలిక సెక్యూరిటీ కార్మికుడు జుమ్మిడి వేణు (37) విషవాయువు పీల్చి మృతి చెందిన ఘటన కలకలం రేపుతోంది. గత మూడు రోజులుగా క్లోరిన్ వాసనతో కంపెనీలో పనిచేస్తున్న కార్మికులు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారు. కానీ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని కార్మికులు ఆరోపిస్తున్నారు. మృతుడికి ముగ్గురు సంవత్సరాల బాబు ఉండగా, భార్యకు కంపెనీలో తాత్కాలిక ఉద్యోగం ఉన్నట్లు తెలుస్తోంది. యాజమాన్యం ఈ మరణాన్ని సాధారణ మరణంగా చిత్రీకరించేందుకు ప్రయత్నిస్తుండగా, మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు. చుట్టుపక్కల కాలనీలు అయిన సంఘం బస్తీ, సర్దార్ బస్తీ, విజయ బస్తీల వాసులు క్లోరిన్ వాసన వల్ల గర్భిణీలు, చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని చెబుతున్నారు. అధికారులకు పలు దఫాలుగా ఫిర్యాదులు చేసినా చర్యలు కనిపించడం లేదని వాపోతున్నారు. గత నాలుగు ఐదు సంవత్సరాల్లో పది మందికి పైగా కార్మికులు మృతి చెందినప్పటికీ జే.కే. పేపర్ మిల్ యాజమాన్యం మారని తీరు కొనసాగుతూనే ఉంది. ఇటీవలే ప్రాణహాని కలిగించే వాయువుల లీకేజీని గుర్తించినప్పటికీ, యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.





## ఎంపీ వంశీకృష్ణకు అవమానంపై నిరసన

**బెల్లంపల్లి, మే 17 (ప్రభాత సమాచారం)**

పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీ కృష్ణ ని అవమానించిన మంత్రి శ్రీధర్ బాబుపైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి దళిత సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో శనివారం బెల్లంపల్లి అంబేద్కర్ విగ్రహం ముందు ఆందోళనకు దిగాయి. దళిత సంఘాల అధ్యక్షులు కుంభాల రాజేష్, చిలుక రాజనర్సు, మాట్లాడుతూ.. భారత రాజ్యాంగాన్ని అమలు పరచాలంటూ జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే రాహుల్ గాంధీ సోనియా గాంధీ ఒకవైపు భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటూ అన్ని రాష్ట్రాల వ్యాప్తంగా ప్రచారం చేస్తుండగా మన తెలంగాణ రాష్ట్రంలో దౌర్భాగ్యం మనువాద మత్తులో మంత్రివర్గం కొనసాగుతున్నదని మండిపడ్డారు. కార్యక్రమంలో దళిత సంఘాల ఐక్యవేదిక వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గం గోపాల్, ప్రధాన కార్యదర్శి రత్నం ఐలయ్య, అధికార ప్రతినిధి రాజకుమార్, ఉపాధ్యక్షులు రాజలింగు పాల్గొన్నారు.

## అనుమానాస్పద మృతి కేసులో ఒకరి అరెస్ట్

**బెల్లంపల్లి, మే 17 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి మండలం పెద్దబుద గ్రామంలో అనుమానాస్పద మృతి కేసులో ఒకరినీ తాళ్ల గురజాల పోలీసులు అరెస్టు చేశారు. సీఐ అఫ్జలుద్దీన్ తన కార్యాలయంలో శనివారం వివరాలను వెల్లడించారు. పెద్దబూద గ్రామానికి చెందిన ఊరడి లక్ష్మణ్, ఉరడి లచ్చయ్యల మధ్యలో నాలుగు గంటల భూమి గురించి గొడవలు జరుగుతున్నాయి. ఈనెల 8 తేదీన రాత్రి 8 గంటల సమయంలో ఉరడి లక్ష్మణ్, లచ్చయ్య ఇంటికి వెళ్లి భూమి గురించి రోడ్డుపై అడిగాడు. మధ్యలో జోక్యం చేసుకొని లచ్చయ్య కొడుకు శంకర్, దుర్భాషలాడుతూ నీకు భూమి ఎక్కడిదనీ తిడుతూ కడుపులో పిడికిలితో పిడిగుద్దులు గుద్దాడు. ఇంతలో లక్ష్మణ్ కొడుకు రమేష్ వచ్చి లక్ష్మణ్ ను అక్కడి నుంచి ఇంటికి తీసుకువెళ్లాడు. ఆ తర్వాత రాత్రి ఒంటి గంటకు కడుపు నొస్తుందనీ చెప్పగా అతని కొడుకు రమేష్ ఆర్ఎంపీ దగ్గరకి తీసుకువెళ్లి ఇంజక్షన్ ఇప్పించాడు. మరుసటి రోజు కూడా లక్ష్మణ్ కు కడుపు నొప్పి రావడంతో బెల్లంపల్లి ప్రభుత్వ హాస్పిటల్ కికెళ్లారు. అక్కడి నుండి మంచిర్యాల హాస్పిటల్‌కు వెళ్ళాడు. మంచిర్యాల హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ తేదీ 13న లక్ష్మణ్ మృతి చెందాడు. దీనిపై అతని కొడుకు రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు లక్ష్మణ్ మృతి అనుమానాస్పదమైందిగా కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై ఇన్వెస్టిగేషన్ పూర్తిచేసి వైద్యులు ఇచ్చిన పీఎంఆర్ రిపోర్టు ఆధారంగా సెక్షన్ ఆల్టర్ చేసి నిందితుడిని కోర్టు ముందు ప్రొడ్యూస్ చేసినట్లు సిఐ వెల్లడించారు.



## తహసీల్దార్ సేవలు మరవలేనివి



**సిర్పూర్ (యూ), మే 17 (ప్రభాత సమాచారం)**

సిర్పూర్(యూ) తహసీల్దార్ ఉదయకుమార్ మండలానికి అందించిన సేవలు మరువలేనివని జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుమేత విశ్వనాథరావు అన్నారు. తహసీల్దార్ బదిలీ సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్ మాట్లాడుతూ తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి మండల ప్రజలతో మమేకమై వారి సమస్యలను పరిష్కరించారని గుర్తు చేశారు. మచ్చలేని మనిషిగా ప్రజల్లో గుర్తింపు తెచ్చుకున్నారని ప్రశంసించారు. నిస్వార్థంగా సేవలందించే ప్రభుత్వ అధికారులను ప్రజలు ఎప్పుడూ స్మరించుకుంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ పార్టీలు, సంఘాల నాయకులు భీమ్‌రావు, కొమురశంకర్, దినకర్, లచ్చు పాల్గొన్నారు.

## చదువుతో పాటు నైపుణ్యం అవసరం



**మంచిర్యాల, మే 17 (ప్రభాత సమాచారం)**

విద్యార్థులు పుస్తక పఠనంతో పాటు నైపుణ్యంపై కూడ దృష్టి సారించాల్సిన అవసరం ఉందని కేజీబీవీ సెక్టోరల్ ఆఫీసర్ యశోధర అన్నారు. నస్పూర్ కస్తూర్బా గాంధీ విద్యాలయంలో శనివారం కేజీబీవీ జిల్లా సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా విద్యార్థులు వివిధ నృత్య ప్రదర్శనలు నిర్వహించి చూపరులను ఆకట్టుకున్నాయి. జిల్లాలోని 18 కేజీబీవీల నుంచి 170 మంది విద్యార్థినులు వివిధ అంశాలపై సమ్మర్ క్యాంప్‌లో పాల్గొనగా వారికి కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీషు, స్పీడ్ మాథ్స్, పెయింటింగ్, సంగీతం, యోగా అంశాలతో పాటు శాస్త్రీయ, జానపద, నృత్యాలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు వేసిన పెయింటింగ్స్‌ను ప్రదర్శించారు. సంగీతంలో 16 సరళీ, స్వరాలు, అన్నమయ్య కీర్తనలు, దేశభక్తి గీతాలను వి ద్యార్థులు ఆలపించారు. సమ్మర్ క్యాంప్‌లో శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికేట్‌లను అందజేశారు. చదువులో మెలకువలతో పాటు వివిధ అంశాలపై నైపుణ్యం ఎంతో అవసరమని యశోధర అన్నారు. కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్, కేజీబీవీ ప్రిన్సిపాల్ మౌనికతో పాటు శాంకరి, స్వర్ణలత, దివ్య, హేమలత, తిరుపతి, రజిత, భవాని రోజా, శారద, కవిత పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి



**కోటపల్లి, మే 17 (ప్రభాత సమాచారం)**

కోటపల్లి మండలంలో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉంచిన వరి ధాన్యం తడిసి పోయింది. కొనుగోళ్లు నెమ్మదిగా సాగుతుండడంతో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పెద్దఎత్తున పేరుకుపోతున్నాయి. అకాల వర్షానికి ధాన్యం తడిసి పోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం కొనుగోలులో జాప్యం వల్లే తమ పంట వర్షానికి తడిసిందని, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతులు కోరారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని రైతులు డిమాండ్ చేశారు.

## మంత్రి శ్రీధర్ బాబు తీరుపై దళిత సంఘాల ఆగ్రహం

**బోథ్, మే 17 (ప్రభాత సమాచారం)**

ఇటీవల ప్రారంభమైన సరస్వతీ పుష్కరాలకు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణను ఆహ్వానించకపోవడం ఆ జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు తీరుపై మాల సంక్షేమ సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం బోథ్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో సంఘం ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు కొప్పుల రమేష్ మాట్లాడుతూ ఎంపీని ఆహ్వానించకపోవడం అంటే మాల సమాజాన్ని కించపరచినట్టేనని అన్నారు. ప్రోటోకాల్ పాటించని సంబంధిత దేవదాయ శాఖ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు మల్లన్న, కార్యదర్శి రాజేశ్వర్, బోథ్ మండల అధ్యక్షుడు ఎలుక రాజు, దేవన్న, రాఘవేంద్ర, లక్ష్మణ్, ఉషన్న, తదితరులు పాల్గొన్నారు.





## దుకాణాలను తనిఖీ చేసిన మున్సిపల్ అధికారులు

**నిర్మల్, మే 17 (ప్రభాత సమాచారం)**

మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు నిర్మల్ పట్టణంలోని సింగిల్ యూస్ ప్లాస్టిక్ అమ్ముతున్నటువంటి షాప్‌లకు జరిమానాలు విధించడం జరిగింది. శనివారం నిర్మల్ పట్టణంలోని పలు దుకాణాలను తరలించేసి జరినామ విధించారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ... పట్టణంలోని ప్రజలు ప్లాస్టిక్ వాడకూడదని, బట్ట సంచులు వాడి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న అధికారులకు సన్మానం



**నిర్మల్, మే 17 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ పట్టణంలోని బ్యాంక్ ఆఫ్ బరోడాలో విధులు నిర్వహించి పదోన్నతిపై వెళ్తున్నపలువురు అధికారులకు శనివారం బ్యాంక్ సిబ్బంది ఖాతాదారులు సన్మానం చేశారు. మేనేజర్ జయంత్, ఆఫీసర్స్.. అనిల్ కుమార్, రాజశేఖర్ రెడ్డి బదిలీపై వెళ్తున్న సందర్భంగా వారిని బ్రాంచి సిబ్బంది కృష్ణా రాథోడ్, గంగాధర్, మనోహర్, గోల్డ్ అప్రైజర్స్ కోటగిరి శ్రీధర్, సూర్యనారాయణ, ఘనంగా సన్మానించారు.

## ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**రామకృష్ణాపూర్, మే 17 (ప్రభాత సమాచారం)**



క్యాతన్‌పల్లి ప్రెస్‌క్లబ్ 259/19 నూతన కార్యవర్గాన్ని శనివారం రామకృష్ణాపూర్ పట్టణంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్షుడిగా రామిల్ల శ్రీనివాస్‌ను పలువురు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా తూముల భవిష్యత్, కోశాధికారి రాజు, ప్రచార కార్యదర్శి రామిడి సాయి సృజన్, సంయుక్త కార్యదర్శి పోల్ దాసరి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. తనను అధ్యక్షుడిగా ఎన్నిక చేసినందుకు శ్రీనివాస్ అందరికి ధన్యవాదాలు తెలిపారు.



■ తగ్గుతున్న భూసారం.. భవిష్యత్తు అంధకారం ■ నిర్జీవంగా మారుతున్న పంట భూములు, సహజత్వాన్ని కోల్పోతున్న పుడమి తల్లి
■ కలుషితమవుతున్న భూములు, కష్టంగా మారిన సాగు ■ నీటి కొరత, అధిక వినియోగం ■ అధిక రసాయనిక ఎరువుల వినియోగం

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

**మనిషి అభివృద్ధి పేరిట ప్రకృతిని మితిమీరి వినియోగం చేస్తున్న కొద్దీ భూమి సహజ స్వరూపం మారిపోతోంది, వ్యవసాయానికి కీలకమైన భూసారం రోజురోజుకూ తగ్గిపోతోంది, ఒకప్పుడు ఎంతో సారవంతంగా, అన్నీ రకాల పంటలు పండించేందుకు వీలుగా ఉండే భూమి ఇప్పుడు నిస్సారంగా, పోషకాల లోపంతో తన సహజత్వాన్ని కోల్పోతుంది.** మన పూర్వీకులు ఎటువంటి ఎరువులు, పురుగులు మందులు వాడకుండానే అన్నీ రకాల పంటలను భూమిలోని సహజ పోషకాలు, సూక్ష్మ జీవుల సహాయంతోనే పండించే వారు, అలాంటి వారు ఎటువంటి అనారోగ్య సమస్యలు లేకుండా చాలా సంవత్సరాల పాటు సంతోషకరమైన జీవితాన్నీ గడిపేవారు, కానీ పెరుగుతున్న జనాభాకు తగినంత ఆహార లభ్యత కొరకు హరిత విప్లవం తరువాత, హైబ్రిడ్ వంగడాలు రావడం విరివిగా రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం పెరగడం వలన నేల ఆరోగ్య స్థితి పూర్తిగా దెబ్బతిన్నది, అలాగే నానాటికి సాగు విధానాలు పూర్తిగా మారిపోయి భూమిని నిస్సారంగా మారుస్తున్నాయి.

# క్షీణిస్తున్న భూసారం
# క్షోభిస్తున్న భూమాత

భూసారం అనేది మట్టిలో ఉండే పోషకాలు, ఖనిజ పదార్థాలు, సూక్ష్మజీవుల సమతుల్య సమూహం. ఇవి పంటల పెరుగుదలకు, భూమి జీవశక్తిని నిలిపి ఉంచేందుకు కీలకం. మట్టిలో నత్రజని, భాస్వరం, పొటాషియం, సేంద్రీయ పదార్థాలు, సూక్ష్మజీవులు ఉండటం వల్లనే పంటలు ఆరోగ్యంగా వుండడం అధిక దిగుబడులు సాధించడం జరుగుతోంది. భూమి సారం కోల్పోతే, పంటల పెరుగుదల మందగిస్తుంది, భవిష్యత్తులో ఆహార సంక్షోభం, పర్యావరణ అసమతుల్యత ఏర్పడే ప్రమాదం ఉంది.

**భూసారం క్షీణించడానికి గల ప్రధాన కారణాలు...**

వ్యవసాయంలో యాంత్రికరణ, పారిశ్రామికీకరణ ప్రారంభించినప్పటి నుండి, ప్రపంచమంతటా నేలలోని సేంద్రీయ పదార్థం గణనీయంగా తగ్గింది. ఏనేల అయినా వ్యవసాయానికి పనికొచ్చేదిగా ఉండాలంటే, అందులో కనీసం 3 నుండి 6% వరకు సేంద్రీయ పదార్థం ఉండాలి, కానీ ప్రపంచంలోని అనేక ప్రాంతాలలో, ఇది 1% కంటే తక్కువగా ఉంది. భారతదేశంలోని 62% మట్టిలో సేంద్రీయ పదార్థం 0.5% కంటే తక్కువగా ఉంది.

**ఇది ఇలా ఎందుకు జరిగింది?**

మనం ఒక టన్ను పంట పండించాము అంటే, దానర్థం మనం నేల పైపొరలోని ఒక టన్ను మట్టిని తీసేశాము అని. మరి దాన్ని తిరిగి బర్తీ చేయడం ఎలా? పంట భూముల్లో జంతువులు, చెట్లు ఉన్నప్పుడు సహజంగానే అది తిరిగి భర్తీ అయ్యేది, ఎందుకంటే సేంద్రీయ సారాన్ని మట్టిలోకి తిరిగి చేర్చే ఏకైక మార్గం, చెట్ల నుండి వచ్చే పచ్చని చెత్త ఇంకా జంతువుల వ్యర్థాలు.

**అధిక రసాయనిక ఎరువుల వినియోగం...**

విరివిగా యూరియా, డీఏపీ, పొటాష్ వంటి రసాయన ఎరువుల వినియోగం వల్ల మట్టిలో సహజ పోషక విలువలు తగ్గిపోతాయి, దీర్ఘకాలంలో సూక్ష్మజీవులు నశించి, భూసారం క్షీణతకు లోనవు తుంది, అలాగే మితిమీరిన పురుగు మందులు, కలుపు మందుల వాడడం కూడా భూమిలోనే సూక్ష్మ జీవుల నాశనాకి కారణం అవుతుంది, ఇది జీవుల ఆరోగ్యంపై కూడా తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది.

**అతిగా సాగు చేయడం, పంట మార్పిడి చేయక పోవడం...**

భూమికి విశ్రాంతి లేకపోవడం, నిరంతరం సాగుచేయడం, ఒకటే రకం పంటను ఎక్కువ సాగుచేయడం వల్ల భూమిలో పోషక విలువలు తగ్గడం, సూక్ష్మ జీవులు నశించడం వంటివి జరిగి భూసారం పూర్తిగా క్షీణించడం జరుగుతోంది.

**అటవీ వినాశనం...**

అడవులు మట్టిని కాపాడే సహజ రక్షక ప్రాకృతిక వ్యవస్థల



అడవులను నరికివేయడం వల్ల భూమి పై పొరల క్షీణత పెరిగి, వరదల సమయంలో భూమి కోతకు గురి అయి సహజ పోషకాలను భూమి కోల్పోతుంది.

**నీటి కొరత, అధిక నీటి వినియోగం...**

పొదుపుగా నీటిని వాడకపోతే, భూమి తేమ కోల్పోయి పీచుబారిపోతుంది, భూగర్భజలాలు తగ్గిపోతే పంటల పెరుగుదలపై తీవ్ర ప్రభావం పడుతుంది.

**పరిశ్రమల కాలుష్యం...**

రసాయనాలతో కలుషితమైన వ్యర్థాలు భూమిలో చేరడం వల్ల పండ్లలో, కూరగాయల్లో విషతత్వం పెరుగుతుంది,ఇది భూమిని సారరహితంగా, విషపూరితంగా మార్చేస్తుంది.

**భూసారం తగ్గడం వల్ల కలిగే దుష్ఫలితాలు..**

పంటల దిగుబడి తగ్గిపోవడం, భూమిలో సారం తగ్గితే, పంటలు ఎదుగుదల ఆశించినంతగా వుండదు, దిగుబడులు తగ్గుతాయి, ఆహార సంక్షోభం ఏర్పడే అవకాశం ఉంది.

**మానవ ఆరోగ్యంపై జీవుల మనుగడపై ప్రభావం...**

భారతదేశంలో పండించే కూరగాయల్లో పోషక విలువలు గత 25సంబీ లలో 30%పడిపోయాయి, ప్రపంచంలో చాలా చోట్ల వైద్యాలు మాంసాహారం నుంచి శాకాహారం వైపు మళ్లిస్తుంటే మన దేశంలో మాత్రం చాలా మంది శాకాహారం నుంచి మాంసాహారం వైపు ప్రోత్సహిస్తున్నారు దానికి కారణం, పంటల ద్వారా లభించే ఆహార పదార్థాలలో పోషకాలు లోపించడం, తద్వారా మనం తీసుకునే ఆహారంలో పోషక విలువలు వుండక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్థాయి, దీని ప్రభావంగా పోషకాహార లోపం, రక్తహీనత, రోగనిరోధక శక్తి తగ్గిపోవడం వంటివి జరుగుతాయి, 3సంబీ కంటే తక్కువ వయస్సు వున్న భారతీయ పిల్లల్లో 70%మంది రక్త హీనతతో ఉన్నారంటే పరిస్థితి ఎలా వుందో అర్థం చేసుకోవచ్చు. మట్టిలో జీవ ద్రవ్య పదార్థం గత 50ఏళ్లలో 80% తగ్గింది ఇది ఇలాగే కొనసాగితే ఈ శతాబ్దం చివరికల్లా భూమి పొరపై 80%పురుగుల, కీటకాలు నశించిపోతాయి , భూమిపై పురుగుల, సూక్ష్మజీవులు, కీటకాలు నశించన మరుక్షణం మనిషి మనుగడ కూడా ప్రశ్నార్థకంగా మారుతోంది ,భూమి మీద 80% జీవులు భూమిపై 39అంగుళాల మట్టిపై మాత్రమే జీవిస్తాయి ఇది భూమి మీద ఉన్న మట్టి సగటు లోతు, మట్టిలో సారం తగ్గేకొద్ది క్షిణత భయంకరంగా వుంటుందీ

**పర్యావరణ అసమతుల్యత...**

భూమి పోషకాలను కోల్పోతే, పొలాలు , చెట్లు ఎండిపోతాయి, భూమిపై పచ్చదనం క్షీణిస్తుంది,జీవ వైవిధ్యం దెబ్బ తింటుంది ఫలితంగా వాతావరణ మార్పులు వేగంగా జరిగి పర్యావరణ అసమతుల్యతలు ఏర్పడతాయి

**జీవ వైవిధ్యం నష్టం...**

భూమిలో ఉండే సూక్ష్మజీవులు, పురుగులు, కీటకాలు సమతుల్యత కోల్పోతాయి,ఇది వ్యవసాయ భవిష్యత్తుపై ప్రభావం చూపిస్తుంది. వరదలు, కరువులు వంటి వాటికి దారి తీస్తుంది. ఎక్కడైనా విపరీతమీ మైన వరదలు సంభవించినప్పుడు మూడు నెలలు తిరగక ముందే అక్కడ కరువు వస్తుంది , వర్షపు నీరే నీటికి ఆధారం, చెరువులు, కాల్వలు, నదులు, మొదలైనవి నీటి గమ్యస్థానలే కానీ నీటిని సృష్టించేవి కావు వర్షాలు పడినప్పుడు నీరు భూమి కింది పొరలలో చేరి భూగర్భ జలాలు పెంచే విధంగా వుండాలి కానీ భూమి పొరల్లో సారం లేక పూడిక వలన నీరు నేల పైనే ప్రవహించి వాటి గమ్య స్థానాలకు చేరుతుంది, నేలపై వున్న సారవంతమైనమట్టి అంతా కొట్టుకుపోయి నదులు, సముద్రాలలో చేరుతుంది, భూములు మైదానాలలా మారుతున్నాయి, పోషకాలు లేని భూమి నీటిని నిల్వ ఉంచలేకపోతుంది, దీని వల్ల నీటి కొరత మరింత తీవ్రమవుతుంది.

**భూసారాన్ని పెంచే కొన్ని మార్గాలు...**

సేంద్రియ వ్యవసాయం, రసాయనాలను తగ్గించి జీవన ఎరువులు(ట్రైకోడర్మ, మైకొ రైజా, సుడోమొనాస్, అజటొబాక్టర్ వంటివి) సేంద్రీయ ఎరువులు, పచ్చి రొట్టె ఎరువులు(గోమూత్రం, కంపోస్ట్, వర్మీ కంపోస్ట్, పిల్లిపేసర, జనుము వంటివీ) వాడడం ద్వారా భూమిలో సూక్ష్మజీవులు పెరిగి, సేంద్రీయ పదార్థం వృద్ధి చెంది భూమి సారవంతమవుతుంది. రసాయన ఎరువులు, పురుగుమందుల మందుల వాడకాన్ని తగ్గించి సహజ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం ద్వారానే నేలను సారవంతంగా మార్చగలము.

**పంట మార్పిడి విధానాలు...**

పంటల మార్పిడి (క్రాప్ రొటేషన్) ద్వారా భూమిలో ఒకే రకమైన పంటను ఏళ్ల తరబడి సాగు చేయకుండా పంటల మార్పిడి ద్వారా వివిధ పంటలను సాగుచేయడం వలన నేలలో పోషక విలువలు పెరుగుతాయి, సూక్ష్మ జీవులు వృద్ధి చెందుతాయి, నేల ద్వార సంక్రమించే రోగాలు, చీడ పీడల ప్రబావం తగ్గుతుంది అలాగె క్రాప్ హాలిడేస్ కూడా, భూసారం పునరుద్ధరణకు సహాయపడుతుంది..

**అటవీ ప్రాంతాలను పరిరక్షించడం...**

చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించడం ద్వారా భూసారం నిల్వ ఉంచవచ్చు,మట్టి క్షీణతను అడ్డుకోవడం ద్వారా పర్యావరణాన్ని రక్షించవచ్చు.

**నీటి సద్వినియోగం...**

డ్రిప్ ఇరిగేషన్, మైక్రో ఇరిగేషన్ ద్వారా నీటి వినియోగాన్ని సమతుల్యం చేయాలి, భూమిలో తేమను కాపాడేందుకు ముల్చింగ్ విధానం ఉపయోగించాలి.

**వ్యవసాయ విధానాలను పునరుద్ధరించాలి...**

ప్రభుత్వాలు,రైతు సంఘాలు, శాస్త్రవేత్తలు కలసికట్టుగా భూసార సంరక్షణ విధానాలు రూపొందించాలి. భూసార పరీక్షలపై రైతులకు అవగహన కల్పించి , అవసరమైన మోతాదులోనే ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించడం ద్వారా భూ సారన్ని కాపాడవచ్చు. పెరుగుతున్న జనాభాకు సరిపడ ఆహార ఉత్పత్తి జరగాలంటే వున్న భూమినే సారవంతంగా మార్చి వినియోగించాలి. మట్టిలో సూక్ష్మ జీవుల మనుగడ వుంటేనే భూమి సజీవంగా వుంటుందనే విషయాన్ని అందరూ గ్రహించి భూసారాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సారం లేని నిర్జీవమైన భూమి భవిష్యత్తు తరాల ఉనికిని ప్రశ్నార్థకం చేస్తోంది. భూమి అనేది సమస్త కోటికి జీవనాధారం,కానీ భూమి నిస్సారం అవుతున్నా కొద్దీ మన భవిష్యత్తు ప్రమాదంలో పడుతోంది. భూమిలో సారం లేకపోతే ఆహారం లేదు, ఆరోగ్యం లేదు చివరికి జీవితమే లేదు. కాబట్టి, ఇప్పుడే అందరం భూసార సంరక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.. అన్నిటికీ జీవనాధారం భూమి, ఆరోగ్యకరమైన, సారవంతమైన భూమిని భావి తరాలకు అందిస్తేనే అందమైన, ఆరోగ్యకరమైన భారతాన్ని నిర్మించుకోగలగుతాం లేదంటే భవిష్యత్తు చాలా భయంకరంగా ఉంటుంది

**మట్టిలో జీవం వుంటేనే మనిషికి జీవితం ఉంటుంది**

'భూమిలో సారం ఉంటేనే సమస్త జీవరాశికి మనుగడ ఉంటుంది.

జి.అజయ్ కుమార్,
వ్యవసాయ నిపుణులు





# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

## కుమ్రంభీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్, మే 17 (ప్రభాత సమాచారం)**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అధికారులకు సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టర్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి మండలాల ప్రత్యేకాధికారులు, ఎంపీడీ వోలు, ఎంపీవోలు, గృహ నిర్మాణ శాఖాధికారులతో పైలెట్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, అర్హుల జాబితా, రాజీవ్ యువ వికాసం పథకంలో అర్హులైన వారి ఎంపిక, తాగునీటి సరఫరా, నమూనా ఇందిర మ్మ ఇళ్ల నిర్మాణం వంటి అంశాలపై అదనపు కలెక్టర్ దీపక్ తివారితో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పైలెట్ గ్రామాల్లో ఇంది రమ్మ ఇళ్ల ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాల న్నారు. ఇందిరమ్మ ఇంటిని 400 చదరపు గజముల నుంచి 600 చదరపు గజాలలో మాత్రమే నిర్మించాలని, అటవీ శాఖాధికారులను సమన్వయం చేసుకోవాలని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారిని ఎంపిక చేసి జాబితా రూపొందించి జిల్లా స్థాయి కమిటీకి సమర్పించాలని తెలిపారు. వేసవిలో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా



పర్యవేక్షించాలని, సమస్యాత్మక ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరాకు చర్య లు తీసుకోవాలని సూచించారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకంలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో కూలీల సంఖ్య పెంచాలని, అందరికి ఉపాధి పని కల్పించాలన్నారు. సమావేశంలో డీపీతివో భిక్షపతి, ఎస్సీ అభివృద్ధి అధికారి సజీవన్, సీఈవో లక్ష్మీనారాయణ, మైనార్టీ సంక్షేమాధికారి నదీమ్, గిరిజన సంక్షేమాధికారి రమాదేవి, హౌజింగ్ పీడీ వేణుగోపాల్, మున్సిపల్ కమిషనర్ భుజంగరావు తదితరులు పాల్గొన్నారు.

**అభ్యసన సామర్థ్యాన్ని పెంపొందించాలి...**

ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పెంపొందించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల లో విద్యాశాఖ ఆధ్వర్యంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన శిక్షణ ముగిం పు కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తూ పుస్తక పఠన సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ఉపా ధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. కార్యక్ర మంలో ఎంఈవో, శిక్షణ సమన్వయకర్త శ్రీని వాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలి...**

తూకం వేసిన ధాన్యాన్ని కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలి కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు. శనివారం ఇందిరానగర్‌లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కల్లాల వద్ద తగిన ఏర్పాట్లు రైతులు చేసుకునేలా తగిన సూచనలు, సలహాలు అధికారులు అందించాల న్నారు. ప్రస్తుతం అకాల వర్షం కురిసే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్క రైతు టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉం చుకోవాలన్నారు. అధికారులు త్వరగా ధాన్యం కొనుగోలు చేయడానికి కృషి చేయాలన్నారు. అడిషనల్ కలెక్టర్ డేవిడ్, తహసీల్దార్ రాంమోహన్, ఏపీవో వెంకటరమణ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం నిధులు ఏమయ్యాయి?



**ఆదిలాబాద్, మే 17 (ప్రభాత సమాచారం)**

ఆదివాసీ, గిరిజనులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులను జిల్లాలకు పంపకుండా ఐదారు నెలలుగా రేవంత్ ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని బీజేపీ ఆదిలాబాద్ ఎంపీ నగేష్ అన్నారు. ఆ నిధులను రాష్ట్ర ప్రభుత్వం తమ కార్యకలాపాలకు వాడుకుంటుందని ఆరోపించారు. అలాగే అత్యంత పేదవారైన ఆదివాసీల కోసం ఇచ్చిన ఇళ్లను వారు నిర్మించుకున్నారని.. వారికి కూడా రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయడం లేద న్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిధులు కాకుండా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులను కూడా ఆదివాసీ, గిరిజనులకు ఇవ్వడం లేదని బీజేపీ ఆదిలాబాద్ ఎంపీ నగేష్ మండిపడ్డారు. ఆదివాసీ విద్యార్థుల స్కాలర్ షిప్ కోసం గత అక్టోబర్‌లోనే కేంద్ర ప్రభుత్వం విడుదల చేసినా నిధులను రేవంత్ ప్రభుత్వం ఎందుకు చెల్లించడం లేదని బీజేపీ ఆదిలాబాద్ ఎంపీ నగేష్ ప్రశ్నించారు. విద్యావ్యవస్థలో మార్పు తీసుకురావడానికి, స్కిల్ డెవలప్ మెంట్ కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుందని తెలిపారు. ఆ నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన రూ.300 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇవే కాకుండా ఆదివాసీ గిరిజనులకు మౌలిక సదుపాయాల కల్పన కోసం కేటాయించిన నిధులు కూడా విడుదల చేయలేదని కోరారు. తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి చెబుతున్నారని గుర్తుచేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇచ్చిన నిధులను ఎందుకు విడుదల చేయడం లేదని నిలదీశారు. గిరిజన, ఆదివాసీలను ఎంత మోసం చేస్తున్నారనడానికి ఇదే నిదర్శనమని అన్నారు. సోమవారంలోగా ఈ నిధులను తక్షణమే విడుదల చేయాలని బీజేపీ ఆదిలాబాద్ ఎంపీ నగేష్ డిమాండ్ చేశారు.

**కాంగ్రెస్ నేతలను అదుపులో పెట్టుకోవాలి**
**రాంచందర్‌రావు**

కాంగ్రెస్ కార్యాలయంలో సమావేశం అయితే బీజేపీ కార్యాలయం వద్ద బందోబస్తు ఎందుకు ఏర్పాటు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ, బీజేపీ సీనియర్ నేత రాంచందర్ రావు ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ నేతలను అదుపులో పెట్టుకోవాలని.. లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. బీజేపీ కార్యాలయం మీద దాడులు చేస్తారా అని నిలదీశారు. కాంగ్రెస్ కార్యకర్తల విధానం మారకపోతే గాంధీభవన్ కూడా ఉండదని వార్నింగ్ ఇచ్చారు. ఎక్కడో ఏదో జరిగితే ఇక్కడ బందోబస్తు ఏమిటని ప్రశ్నించారు. ఎప్పుడూ లేని కల్చర్‌ను తెలంగాణకు తీసుకుని రావడం మంచిది కాదని రాంచందర్ రావు హితవు పలికారు.

# నిబంధనల మేరకు విత్తనాలు, ఎరువులు విక్రయించాలి

## జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరావు

**ఆసిఫాబాద్, మే 17 (ప్రభాత సమాచారం)**



ప్రభుత్వ నిబంధనలకు లోబడి డీలర్లు విత్తనాలు, ఎరువుల విక్రయాలు చేపట్టాలని జిల్లా వ్యవ సాయ శాఖ అధికారి శ్రీనివాసరావు అన్నారు. శనివారం జనకాపూర్ రైతు వేదికలో ఎరువులకు డీలర్లకు ఈ పాస్ మిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డారు. డీలర్లందరూ ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఎరువుల నియంత్రణ చట్టం ప్రకారం ఎరువుల అమ్మకాలు ఈపాస్ మెషిన్ ఆధార్ అథెంటికేషన్ ద్వారా చేపట్టాలని సూచించారు. డీలర్లు విధిగా ఎరువులు. విత్తనాల స్టాక్ వివరాలు రోజు వారీగా వ్యవసాయ శాఖ అధికారులకు అందజేయాలని తెలిపారు. డీలర్లు రైతులకు తీసుకున్న అన్ని రకాల విత్తనాలు ఎరువులు. పురుగు మందులకు సంబంధించిన బిల్లులను విధిగా ఇవ్వాలని చెప్పారు.



# ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్య

**నార్నూర్, మే 17 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని జూనియర్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బాలాజీ కాంబ్లే అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆదర్శ నగర్‌లో అడ్మిషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతి పాసైన విద్యార్థులకు స్థానిక ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్లు చేశారు. ప్రైవేట్ కళాశాలలకు ధీటుగా విద్య బోధన లభిస్తుందన్నారు. విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు అందించడం జరుగుతుందనీ అన్నారు. ఆయన వెంట సీనియర్ అసిస్టెంట్ గజానంద్ పవార్ ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మణం



**ముథోల్, మే 17 (ప్రభాత సమాచారం)**

మట్టిలోడుతో వెళ్తున్న టిప్పర్, ద్విచక్ర వాహనం అదుపుతప్పి ప్రమాదం సంభవించగా ఒకరు మృతి చెందిన ఘటన శనివారం భైంసా మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం కుభీర్ మండలం సాంగ్వీ గ్రామానికి చెందిన కట్కం గంగాప్రసాద్ (20) బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. అయితే వేసవి సెలవుల నిమిత్తం గంగా ప్రసాద్ ఇటీవల ఇంటికి రాగా, షాపింగ్ నిమిత్తం శనివారం భైంసా పట్టణానికి వచ్చాడు. అనంతరం తిరుగు ప్రయాణం చేసే క్రమంలో భైంసా మండలంలోని మీర్జాపూర్ గ్రామ సమీపంలో మట్టిలోడుతో భైంసా వైపువెళుతున్న టిప్పర్, భైంసా నుండి తమ సొంత గ్రామం సాంగ్వీకి వెళ్తున్న గంగాప్రసాద్ ద్విచక్ర వాహనానికి అదుపుతప్పి ప్రమాదం సంబంధించినదని తెలిపారు. దీంతో ద్విచక్ర వాహనం నడుపుతున్న గంగ ప్రసాద్ తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భైంసా ఏరియా ఆస్పత్రికి తరలించారు. తమకున్న ఒక్క కుమారుడు మరణించారని వార్త విన్న తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. డ్రైవర్ పరారీలో ఉన్నట్లు తెలిసింది.

# ఉరి వేసుకొని విద్యార్థిని ఆత్మహత్య

**మందమర్రి, మే 17 (ప్రభాత సమాచారం)**

మండలంలోని మామిడి గట్టు గ్రామానికి చెందిన డిగ్రీ విద్యార్థిని దుర్గం సాత్విక (19) ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాలలోని ఒక ప్రైవేటు కాలేజీలో డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని శనివారం సెమిస్టర్ పరీక్షలకు హాజరై ఇంటికి చేరుకుని ఇంట్లో ఎవరు లేకపోవడంతో ఇంట్లోని దూలానికి చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మృతికి కారణాలు తెలియరాలేదు. రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్ కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# నిద్రిస్తున్న వారిపైకి దూసుకెళ్లిన వాహనం

**మామడ, మే 17 (ప్రభాత సమాచారం)**

కొరటికల్ గ్రామంలో శనివారం ఇంటి ముందు నిద్రిస్తున్న ఇద్దరిపై నుంచి ఐస్‌క్రీమ్ వాహనం దూసుకెళ్లింది. లక్ష్మణచందా నుంచి నిర్మల్ వైపు వెళుతున్న వాహనం అదుపుతప్పి ఇంటి ముందర మంచంపై నిద్రిస్తున్న లక్ష్మి ఆమె మనుమడు వరిత్‌లను ఢీకొనడంతో గాయాలయ్యాయి. ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.



# అకాల వర్షం..కర్షకులకు కష్టం

**దహెగాం, మే 17 (ప్రభాత సమాచారం)**

మండల వ్యాప్తంగా శుక్రవారం రాత్రి ఈదురుగాలులతో వర్షం కురిసింది. హత్తిని, దహెగాం, లగ్గాం, కుంచెవెల్లి, ఒడ్డుగూడ, చంద్రపల్లి, గిరివెల్లి గ్రామల్లోని కర్షకులు నానా తంటలు పడ్డారు. ఈదురు గాలుల వర్షం గాలి దుమారం ఒకేసారి రావడంతో కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యపు రాశులపై కప్పిన టార్పాలిన్లు ఎగిరిపోయి ధాన్యం తడిసిపోయింది. ధాన్యాన్ని ఆరబోయడానికి రైతులు పడరాని పాట్లు పడ్డారు. ఆరబోసిన ధాన్యపు రాశులలో నిలిచిన నీటిని మహిళలు తట్టిలతో తొలగించారు. ధాన్యం బస్తాలపై కప్పిన టార్ఫాలిన్లపై నిలిచిన నీటిని రైతులు తొలగించారు. శనివారం కల్వాడ, దహెగాం, ఒడ్డుగూడ ధాన్యం కొనుగోలు కేంద్రాలను డీటీ లలిత పరిశీలిం చారు. ఆమె వెంట సిబ్బంది శ్యామూల్, లక్ష్మణ్, ఏఈలు వంశీ, లావణ్య, పీపీసీ ఇన్‌చార్జి జీవన్ తదితరులు ఉన్నారు. అకాల వర్షంతో అన్నదాతలకు ఇబ్బందులు తప్పడం లేదు. శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం వరకు ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. దీంతో ఎల్కపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ధాన్యపు రాశులపై కప్పిన టార్పాలిన్ తొలగిపోవడంతో ధాన్యం తడిసి ముద్దయింది. ధాన్యం తరలింపులో అధికారులు జాప్యం కారణంగానే ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తడిసిన దాన్యం కొనుగోలు చేయాలన్నారు.

# పకడ్బందీగా తనిఖీ చేపట్టాలి

**ఆసిఫాబాద్, మే 17 (ప్రభాత సమాచారం)**

పశువుల అక్రమ రవాణా జరగకుండా చెక్‌పోస్టు వద్ద పకడ్బందీగా తనిఖీలు చేపట్టాలని ఏఎస్పీ చిత్తరం జన్ అన్నారు. శనివారం జైనూర్ మండలంలోని జంగం గ్రామం వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టును ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. చెకోపోస్టు వద్ద డ్యూటీ లో ఉన్న సిబ్బందితో మాట్లాడి చెక్కపోస్ట్ పనితీరుపై ఆరాతీశారు. పశువుల అక్రమ రవాణా నియంత్రణ పై పలు సూచనలు చేశారు. బక్రీద్ పండుగ నేపథ్యంలో పశువుల అక్రమంగా జరగకుండా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు.

## వణుకు పుట్టిస్తున్న తమన్నా కొత్త మూవీ పోస్టర్..

మిల్క్ బ్యూటీ తమన్నా భాటియా సినిమాల జోరు ఏమాత్రం తగ్గడం లేదు. భాష తో సంబంధం లేకుండా బాలీవుడ్, టాలీవుడ్, ఇతర ఇండస్ట్రీలలో కూడా వరుస ప్రాజెక్టులతో బిజీగా మారింది. ఇటీవలే 'ఓదెల-2'తో(Odela 2) తెలుగు ప్రేక్షకులను మెప్పించిన తమన్నా ఇప్పుడు హిందీ సినిమాల్లోనూ బిజీగా మారింది.ఈ క్రమంలో ఆమె నటిస్తున్న కొత్త హిందీ సినిమా 'VVAN - Force of the Forest'. అడవి నేపథ్యంలో, జానపద థ్రిల్లర్ గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి అరుణాభ్ కుమార్, దీపక్ కుమార్ మిశ్రా దర్శకత్వం వహిస్తున్నారు. బాలీవుడ్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా ఈ చిత్రంలో ప్రధాన పాత్ర పోషిస్తుండగా, తమన్నా హీరోయిన్‌గా కనిపించనుంది. ఈ సినిమా షూటింగ్ ఎక్కువ శాతం అడవుల్లో జరుగుతోంది. చిత్ర నిర్మాణ బాధ్యతలను బాలాజీ మోషన్ పిక్చర్స్, టీవీఎఫ్ మోషన్ పిక్చర్స్ సంయుక్తంగా చేపట్టాయి.తాజాగా ఈ సినిమాకు సంబంధించిన అప్డేట్‌ను తమన్నా అభిమానులతో షేర్ చేసుకుంది. సినిమా 2026, మే 15న థియేటర్లలో విడుదల కానుందని తెలిపింది. "అడవి గుసగుసలాడుతోంది... 2026 మే 15న ఆ శక్తి విడుదల అవుతుంది. ఈ అడ్వెంచర్‌ను బిగ్ స్క్రీన్‌పై చూడటానికి సిద్ధంగా ఉండండి!" అంటూ షేర్ చేసిన పోస్టర్ పై రాసుకొచ్చింది. ఈ పోస్టర్ ఇప్పుడు ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఓ పాత ఆలయం, చుట్టూ పచ్చని అడవి, భయానకంగా కనిపించే రెండు భారీ కళ్ళు, వాటి మధ్యలో లాంతర్ పట్టుకుని వెళ్తున్న ఓ వ్యక్తి ఈ పోస్టర్ లో కనిపిస్తుండడం తో ఈ సినిమా లో థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌ను ఏ లెవెల్ లో ఉంటయో అర్థమవుతోంది.




## కిల్లింగ్ లుక్స్‌లో ఏమున్నాడ్రా బాబు..



క్యూట్ మాటలతో చైల్డ్ ఆర్టిస్ట్‌గా సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి ఇప్పుడు హీరోగా కొనసాగుతున్నాడు తేజ సజ్జ. హనుమాన్ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టిన తేజ సజ్జా కిల్లింగ్ లుక్స్‌తో ఉన్న ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశాడు. అమ్మాయిలు ఇలా చూస్తే ఫ్లాటే. క్యూట్ మాటలతో చైల్డ్ ఆర్టిస్ట్‌గా సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి ఇప్పుడు హీరోగా కొనసాగుతున్నాడు తేజ సజ్జ. హనుమాన్ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టిన తేజ సజ్జా కిల్లింగ్ లుక్స్‌తో ఉన్న ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశాడు. ఈ ఫొటోలను చూసి అమ్మాయిలు తేజ సజ్జాకి ఫ్లాట్ అయిపోతున్నారు. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.



## ఉఫ్.. హాట్ ఫోజులతో హీటెక్కిస్తున్న రుహానీ

నటి రహానీ శర్మ సోషల్ మీడియాలో లేటెస్ట్ ఫొటోలను షేర్ చేసింది. బ్లాక్ డ్రెస్ లో రహానీ స్టన్నింగ్ ఫోజులు కుర్రాళ్లను హార్ట్ బీట్ పెంచేస్తున్నాయి. ఈ ఫొటోలను మీరు కూడా చూసేయండి. యంగ్ బ్యూటీ రహానీ శర్మ హాట్ ఫొటో షూట్ తో సోషల్ మీడియాను హీటెక్కించింది. క్లీవేజ్ టాప్ లో ఈ బ్యూటీ స్టన్నింగ్ లుక్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. రహానీ శర్మ తెలుగులో చి.ల. సౌ, శ్రీరంగనీతులు, డర్టీ హరీ, హిట్ 1 సినిమాల్లో మెరిసింది. మోడలింగ్ తో కెరీర్ మొదలు పెట్టిన రుహానీ.. తమిళ్ ఫిల్మ్ 'కడైసి బెంచ్ కార్తీ' తో సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ ముద్దుగుమ్మ కెరీర్ లో పెద్దగా హిట్స్ లేకపోయినా.. తన గ్లామర్ నటనతో వరుస అవకాశాలు అందుకుంది.సోషల్ మీడియాలో తరచూ గ్లామరస్ ఫొటోలతో నెటిజన్లను ఆకట్టుకుంటుంది ఈ బ్యూటీ. సినిమాలతో పాటు వెబ్ సిరీస్ లు, మ్యూజిక్ ఆల్బమ్స్ లో కూడా యాక్ట్ చేసింది రుహానీ.

# కడెం ప్రాజెక్టు భద్రతకు ప్రణాళిక





**కడెం పరివాహక ప్రాంతాల్లో ముంపు నివారణకు చర్యలు చేపడతాం**

**రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి అర్వింద్ కుమార్**

**కడెం, మే 17 (ప్రభాత సమాచారం)**

కడెం నది పరివాహక ప్రాంతాలు ముంపునకు గురి కాకుండా అవసరమైన పటిష్ట చర్యలు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అర్వింద్ కుమార్ అన్నారు. శనివారం జిల్లా పర్యటనలో భాగంగా ఆయన కడెం ప్రాజెక్టును సందర్శించి, గేట్ల పనితీరు, వరద నియంత్రణ ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా ఎన్డీఆర్ఎఫ్ డిప్యూటీ కమాండర్ దామోదర్ సింగ్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి ప్రాజెక్టు వద్ద జరిగిన విస్తృత సమీక్షలో ప్రత్యేక కార్యదర్శి పాల్గొన్నారు. గతంలో ప్రాజెక్టులో నీటిమట్టం పెరిగిన సమయంలో గేట్లు ఎత్తే ప్రక్రియలో లోపాలు తలెత్తిన నేపథ్యంలో ప్రమాదకర పరిస్థితులు ఏర్పడినట్టు జిల్లా కలెక్టర్ వివరించారు. దీనిపై స్పందించిన అర్వింద్ కుమార్, అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కడెం, దస్తురాబాద్ మండ లాల్లో వరద ముప్పుకు గురయ్యే 10 నుంచి 12 గ్రామాల్లో మెరుగైన అలారం వ్యవస్థ ఏర్పాటు చేస్తామని తెలిపారు. వర్షాలు అధికంగా కురిసినప్పుడు వరద నీటిని సమర్ధవంతంగా నియంత్రించేందుకు నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. అనంతరం ప్రాజెక్టు నిర్వహణ తీరును పరిశీలించిన ప్రత్యేక కార్యదర్శి ఇంజనీరింగ్ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. అంతకు ముందు జిల్లా పర్యటనకు వచ్చిన ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి స్థానిక ఫారెస్ట్ గెస్ట్ హౌస్ లో కలెక్టర్ పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహశీల్దార్ రాజు, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులు, తహశీల్దార్ ప్రభాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పని చేసే వారికి ప్రాధాన్యత



## కాంగ్రెస్ జిల్లా ఇంచార్జీ చంద్రశేఖర్ గౌడ్

**నిర్మల్, మే 17 (ప్రభాత సమాచారం)**

పనిచేసే వారికి ప్రాధాన్యత ఉంటుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చంద్ర శేఖర్ గౌడ్ అన్నారు. లక్ష్మణచందా మండలం కనకాపూర్ గ్రామంలో గల ఓ ఫంక్షన్ హాల్‌లో లక్ష్మణచందా, మామడ మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత సన్నాహక సమావేశం శనివారం నిర్వహించారు. పీసీసీ పరిశీలకులు ఎండి అవేజ్, చంద్రశేఖర్ గౌడ్, డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు హాజరయ్యారు. ఆయా మండలాల్లో పార్టీ పదవులు ఆశించే నాయకుల నుండి ప్రతిపాదనలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కార్యవర్గాలు ఏర్పాటు చేసేందుకు అధిష్టానం కసరత్తు చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ సంస్థాగత ఎన్నికల్లో అందరికీ సామాజిక న్యాయం పాటిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలును ప్రజల్లోకి బలంగా తీసుకెళ్ళాలన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణచాంద, మామడ మండల పార్టీ అధ్యక్షులు ఓడ్నాల రాజేశ్వర్, భుజంగ శ్రీనివాస్ రెడ్డి, నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వేటగాళ్ల ఉచ్చుకు ఎల్లూరు అటవీ ప్రాంతంలో పెద్దపులి మృతి

**విచారణ జరుపుతున్న అటవీ శాఖ అధికారులు, అదుపులోకి ఆరుగురు అనుమానితులు**

**రింగరేట్ ఘటన మరువక ముందే పెద్దపులి హతం**

**వివరాలు వెల్లడించిన ఎఫ్‌డీపీటీ శాంతరాం**

**కాగజ్‌నగర్, మే 17 (ప్రభాత సమాచారం)**

కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికలపేట ఎల్లూరు అటవీ ప్రాంత సమీపంలో రెండు రోజుల క్రితం వేటగాళ్లు అమర్చిన ఉచ్చుకు పెద్దపులి మృతి చెందినట్టు ఫీల్డ్ డైరెక్టర్ ప్రాజెక్టు టైగర్(ఎఫ్‌డీపీటీ) శాంతరాం ప్రకటించారు. శనివారం కాగజ్‌నగర్ అటవీ డివిజనల్



కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. పెంచికల్ పేట అటవీ ప్రాంతం సమీపంలో తిరుగుతున్న పులి ఈ నెల 13 వరకు సీసీ కెమెరాలో ట్రాక్ అయినట్టు తెలిపారు. ఈ నెల 14 నుంచి కన్పించకుండా పోవ టంతో తమ సిబ్బంది వాకబు చేస్తుండగా, ఎల్లూరు అటవీ ప్రాంత సమీపంలో ఖన నం చేసినట్టు ప్రచారం కావటం తో ఘటన స్థలానికి శుక్రవారం రాత్రి పరిశీలించినట్టు వివరించారు. వేటగాళ్లు అమ ర్చిన ఉచ్చుకు బలైనట్టు నిర్ధారించామన్నారు. పులి కళేబారాన్ని బయటికి తీయగా ఏడు సంవత్సరాల వయస్సు గల ఆడపులి కె-8గా ప్రాథమికంగా గుర్తించామన్నారు. చర్మం, వేళ్లను వేటగాళ్లు అపహరించుకుపోయారని తెలిపారు. పులి మృతి చెందిన సంఘటనపై ఇప్పటికే పలువురుని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నామన్నారు. పులి మృతిపై నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటి(ఎన్టీసీఏ) బృంద సభ్యులు కూడా విచారణ జరుపునున్నట్టు తెలిపారు. వేటగాళ్లు ఉచ్చులు ఏర్పాటు చేయడానికి విద్యుత్ వినియోగిస్తున్నారని, అటువంటి వైర్లకు ఇన్సులేషన్ పెట్టాలని తాము ట్రాన్స్‌కో అధికారులకు వినతి పత్రాలు సమర్పించినట్టు పేర్కొన్నారు. సమావేశంలో ఎఫ్‌డీవో నీరజ్‌కుమార్ టిబ్రేవాల్ తదితరులు పాల్గొన్నారు.

# తనయుడికి గుండెపోటు.. షాక్‌తో తండ్రి మృతి

## బెల్లంపల్లిలో విషాదం.. మిన్నంటిన రోదనలు

**బెల్లంపల్లి, మే 17 (ప్రభాత సమాచారం)**



కొడుకే ప్రపంచంగా బతికిన ఆ తండ్రి అతని మరణాన్ని తట్టుకోలేకపోయాడు. కొడుకు గుండెపోటుతో మృతి చెందడంతో అప్పకే పక్షవాతంతో బాధపడుతున్న ఆయన మానసికంగా కుంగిపోయాడు. కొడుకును చేసేందుకు వెళుతుండగా మార్గమధ్యలోనే తనువు చాలించాడు. ఈ హృదయ విదారకమైన ఘటన బెల్లంపల్లి పట్టణంలో చోటు చేసుకుంది.. బెల్లంపల్లి పట్టణం నెంబర్-2 ఇంక్లైన్ బస్తీకి చెందిన బొమ్మ కుమార్ సింగరేణి ఏరియా హాస్పిటల్ స్కావెంజర్‌గా పనిచేస్తున్నాడు. అతను కొంతకాలంగా పక్షవాతంతో మంచంపట్టాడు. కొడుకు విజయ్ కొత్తగూడెంలో భార్యా పిల్లలతో నివసిస్తున్నాడు. గుండెపోటుతో మృతి చెందాడన్న సమాచారంతో అనారోగ్యం సైతం లెక్కచే యకుండా కుటుంబ సభ్యులతో బెల్లంపల్లి నుంచి కొత్తగూడెంకు బయలుదేరాడు. వరంగల్‌కు చేరుకునే క్రమంలో తండ్రి కుమార్ గుండెపోటుతో మృతి చెందాడు. కొడుకు కడచూపును నోచుకోలేక పోయాడు. కొడుకు దగ్గరికి తండ్రి విగతజీవిగా అక్కడికి చేరడం కుటుంబ సభ్యులను శోకసముద్రంలో ముంచింది. ఈ సంఘటన అందరిని కలిచివేసింది.

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

# పోలీసులకు ఇక స్థానికంగానే ఆరోగ్య భద్రత సేవలు

**ఆదిలాబాద్, మే 17 (ప్రభాత సమాచారం)**

పోలీసు సిబ్బందితో పాటు వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య భద్రత సేవలు ఇక స్థానికంగానే లభించనున్నాయి. అదిలాబాద్ పట్టణంలోని ఒక ప్రైవేటు ఆస్పత్రిలో ఆరోగ్య భద్రత సేవలను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీసులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. ఆరోగ్య భద్రత ద్వారా నగదురహిత సేవలను పోలీసులు పొందవచ్చన్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రి వైద్యుడు సందీప్‌కు అనుమతి పత్రాలను ఎస్పీ అందజేశారు. నక్షత్ర హాస్పిటల్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ హాస్పిటల్ పరిసరాలను అందించే సేవలు హాస్పిటల్ నందు అందించబడే వైద్య సేవల పద్ధతిని పరిశీలించారు. ఐసియు, ఎన్ఐసియు, జనరల్ విభాగం, ల్యాబ్, ఓపి, ఆపరేషన్ థియేటర్ లాం టివి పరిశీలించి సిబ్బందికి నాణ్యమైన సేవలు సకాలంలో




**పోలీసులకు నక్షత్ర హాస్పిటల్‌లో ఆరోగ్య సేవలు**

**ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ధ్రువీకరణ పత్రాన్ని నక్షత్ర డాక్టర్ సందీప్‌కు అందజేసి సేవలను ప్రారంభించిన ఎస్పీ**

అందించాలని సూచించారు. ఆరోగ్య భద్ర త కింద పోలీసు సిబ్బందికి న్యూరో సర్జరీ, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, గైనకాలజీ, పీడియాట్రిషన్, ఆర్థోపెడిక్, కిడ్నీ సమస్యలకు, ఇఎన్ టి విభాగాలలో వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఆస్పత్రి డాక్టర్లు సందీప్ ఐత్వర్ మరియు శిల్ప అకిరా జిల్లా ఎస్పీకి పుష్పగుచ్ఛం, శాలువా తో సత్కరించి కృతజ్ఞ తలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పోలీస్ సిబ్బంది ఈ అవకాశాన్ని ఆపత్కాల సమయం లో వినియోగించుకోవాలని సూచించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని పోలీసు సిబ్బందికి సదూర ప్రాంతాలకు వెళ్లవలసిన అవసరం లేకుండా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఆరోగ్య భద్రత కింద నక్షత్ర హాస్పటల్ లో తెలుపబడిన సేవలను ఇన్ పేషెంట్ విభాగం నందు పొందవచ్చునని సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సందీప్ ఐత్వర్, శిల్ప ఆకేరా, ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, ఒకటో పట్టణ సీఐ బి సునీల్ కుమార్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, సిబ్బంది, డాక్టర్లు పాల్గొన్నారు.